విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా



ఆదివారం 26, నవంబరు 2023 4 పేజీలు

మర్రిపాడులో భారీ వర్షం

చెరువును తలపిస్తున్న జడ్పీ హైస్కూల్....

ఇబ్బందులు పడ్డ విద్యార్థులు....

విశాలాంధ్ర-మర్రిపాడు : మండలంలో శుక్రవారం కురిసిన భారీ వర్షానికి వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. పైతట్టు కురిసిన వర్షం తో బొగ్గేరు కు భారీగా వరద నీరు చేరుకుంది. స్థానిక జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలతో ముంపునకు గురైంది. నాడు- నేడు కార్యక్రమంలో భాగంగా స్కూల్‌ను అధికారులు ఇటీవల బాగు చేశారు. వర్షం ధాటికి భారీగా వర్షపు నీరు నిలవడంతో విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వర్షానికి స్కూల్ ప్రాంగణమంతా వర్షపు నీటితో చెరువును తలపిస్తు దర్శనమిస్తుంది. విద్యార్థులు, ఉపాధ్యాయులు స్కూల్‌కు నీటిలోనే వెళ్లాల్సిన పరిస్థితి ఎదురైంది.

జనంలోకి వెళ్తే నిలదీస్తున్నారు

సమస్యలు పరిష్కరించలేని పదవులు ఎందుకు

ఫోన్లు చేస్తున్న కూడా పట్టించుకోని అధికారులు

నెల్లూరు కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం గరం గరం

అధికారుల తీరుపై ప్రజాప్రతినిధుల ఫైర్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు నగరంలో పారిశుధ్యం అధ్వానంగా ఉంది.. రోడ్లు గుంతల మయం.. జనంలోకి వెళితే చీకొడుతున్నారు... ప్రజల్లోకి వెళ్ళలేకున్నాం.. అధికారుల తీరు బాగాలేదు.. అంటూ అధికార పార్టీ కార్పొరేటర్లు నెల్లూరు కార్పొరేషన్ అధికారులను నిలదీశారు. నెల్లూరు నగరపాలక సంస్థ పాలకవర్గం సర్వసభ్య సమావేశం శనివారం మేయర్ స్రవంతి జయవర్ధన్ అధ్యక్షతన జరిగింది. అధికారుల తీరుపై కార్పొరేటర్లు ఫైర్ అయ్యారు. 14వ డివిజన్ కార్పొరేటర్ కర్తం ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు కార్పొరేషన్ అధికారులు అసలు పని చేస్తున్నారా అని ప్రశ్నించారు. నగరంలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది.. రోడ్లు చూస్తే అధ్వానంగా ఉన్నాయి.. సమస్యలు చెబుదామంటే అధికారులు కనీసం ఫోన్ ఎత్తరు.. ఎవరికి చెప్పాలి.. ప్రజా ఆరోగ్య సిబ్బంది సరిపోవటం లేదు.. మా డివిజన్లో రోడ్లు శుభ్రం చేయాలన్న సిబ్బంది లేరని చెబుతున్నారు.. ప్రజల్లోకి వెళ్ళలేకపోతున్నాం.. వెళితే నిలదీస్తున్నారు అంటూ ఆగ్రహం

2లో

అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా చారిత్రాత్మక నిర్ణయాలు

తోటపల్లి గూడూరులో పట్టాలను పంపిణీ చేసిన మంత్రి కాకాణి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటూ, దేశానికే ఆదర్శంగా పరిపాలన అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ అన్నారు. శనివారం తోటపల్లి గూడూరు ఎంపీడీవో కార్యాలయంలో మండలానికి సంబంధించి అసైన్డ్ భూములను సాగు చేసుకుంటున్న రైతులకు, చుక్కల భూములకు, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేసిన భూములకు సంబంధించి 247 మంది లబ్ధిదారులకుచెందిన 172 ఎకరాలకు పట్టాలను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి ఆలోచన చేయని విధంగా,రైతులకుమంచిచేయడమేలక్ష్యంగాభూములనుసాగుచేసుకుంటున్న రైతులకు రాష్ట్రవ్యాప్తంగా భూ హక్కులు కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు.గత 20 సంవత్సరాలుగాపేదరైతులుభూములను సాగు చేసుకుంటున్నారని, వారికి పట్టాలు ఇస్తే ఆ రైతు కుటుంబాలకు మేలు చేకూరుతుందన్న ఉద్దేశ్యంతో రైతుల కలను సాకారం చేస్తూ, కోట్లాది రూపాయల విలువైన భూములకు సంపూర్ణ హక్కులు కల్పించి పట్టాలు అందిస్తున్న కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్నీ నియోజక వర్గాలకు కలిపి సుమారు 6,500 ఎకరాలకు పట్టాల పంపిణీ చేపట్టగా, అందులో ఒక్క సర్వేపల్లి నియోజక వర్గ పరిధిలోని 5 మండలాల్లో 5,023 ఎకరాలకు పట్టాలు పంపిణీ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. తోటపల్లి గూడూరు మండలంలో 51మంది రైతులకు 20.99 సెంట్ల భూములకు డీకేటి పట్టాలు, రెండో విడతలో 54 ఎకరాల చుక్కల భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించి 48 మంది రైతులకు పట్టాలు, ఎస్సీ కార్పొరేషన్ భూమి కొనుగోలు పథకం ద్వారా భూములు పొందిన 148 మంది ఎస్సీ ఎస్టీలకు 97 ఎకరాల భూములకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ పట్టాలను అందజేస్తున్నట్లు చెప్పారు. దశాబ్దాల చుక్కల భూముల సమస్యకు పరిష్కారం చూపుతూ అభ్యంతరం లేని 2 లక్షల ఎకరాలకు పైబడి ఒకే ఒక్క జీవోతో పరిష్కారం చూపిందన్నారు. ప్రతిఅడుగులోనూఅన్నదాతకు మేలు చేసే కార్యక్రమాలే చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఉప్పల స్వర్ణలత, జడ్పీటిసి శేషమ్మ, తాసిల్దార్ లావణ్య, సోషల్ వెల్ఫేర్ డిడిరమేష్,మండల ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల మండల అధికారులు, లబ్ధిదారులు, రైతులు పాల్గొన్నారు.

పసిపాపల నుండి ముసలవ్వలదాకా మృగాళ్ళ దాడులు: సి.శారద

విశాలాంధ్ర- కావలి: పసిపాపల నుండి ముసలవ్వలదాకా మృగాళ్ళ దాడులకు అత్యంత భయంకరంగా బలి అవుతున్నారని, ప్రేమ పేరుతో వంచించడం, ప్రేమోన్మాదుల హత్యలు, ఆసిడ్ దాడులు స్త్రీలను ప్రతి వయసు దశల్లో హింసకు గురిచేస్తున్నాయని కావలి ఉమెన్ ఫోర్స్ కన్వీనర్ సి. శారద పేర్కొన్నారు. శనివారం స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవాన్ని పెన్షనర్స్ అసోసియేషన్ - కావలి ఉమెన్ ఫోర్స్ సంయుక్తంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల రమణయ్య మాట్లాడుతూ సమాజంలో పెరిగిపోతున్న మహిళలపై హింసను వ్యతిరేకించడమనే స్ఫూర్తి కలిగించాలనే లక్ష్యంతో ప్రతి ఏడాదీ ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుతారని, కావలి ఉమెన్ ఫోర్స్ కన్వీనర్ , సి. శారద తన సభ్యులతో కలసి మహిళలు బాలికలపై జరుగుతున్న పలురకాల హింసకు వ్యతిరేక పోరాటాలు చేస్తుంటారని ఎటువంటి హింస ఎక్కడ జరిగినా జీవితంలో అనుభవజ్ఞులతో కూడిన పెన్షనర్స్ అసోసియేషన్ వ్యతిరేకిస్తుందన్నారు. కావలి ఉమెన్ ఫోర్స్ కన్వీనర్ శారద మాట్లాడుతూ నాటి మధ్య యుగం నుండి నేటి అధునాతన యుగంలోనూ మహిళలు ఎన్ని రంగాలలో ఎంత ఎదుగుతున్నా, తమ సమర్థతను నైపుణ్యాలను నిరూపించుకుంటూ “కాదేదీ మహిళకసాధ్యం” అని చాటుతున్నా, మనదేశంలో స్త్రీలు రెండవ తరగతి పౌరురాలిగానే గుర్తించబడుతూ, పురుషాధిక్య సమాజంలో పలురకాల హింసకు గురవుతూ మాన ప్రాణ రక్షణ లేకుండా అభద్రతా భావంతో బతకడం యావత్ దేశానికే అవమానకరమన్నారు. లైంగిక వేధింపులు, అత్యాచారాలు, హత్యలు, విద్యాలయాల్లో, వసతి గృహాల్లో, బజారుల్లో బస్టాండ్ - రైల్వే స్టేషన్లు, కదిలే వాహనాల్లో వావి వరుస లేకుండా జరుగుతున్నాయన్నారు. మణిపూర్‌లో జరిగిన భారత మాతలపై దుశ్శాసన పర్వాలు ప్రపంచదేశాల ముందు మవదేశం ప్రతిష్టను దెబ్బతీశాయన్నారు. ఇంటి స్త్రీలకు అన్యాయం జరిగితే బాధపడినట్లే, సమాజంలో ఏ మహిళకు అన్యాయం జరిగినా స్పందించి మహిళాసంఘాలు, ప్రజాతంత్ర సంస్థలు చేసే నిరసనోద్యమాలకు అనుభవజ్ఞులైన పెన్షన్ దారులు మద్దతిచ్చి తమ మానవతను, స్త్రీల పట్ల గౌరవాన్ని వ్యక్తం చేయమని విజ్ఞప్తి చేశారు. కావలిలో తస్లీమా బాను ఉద్యమాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. గృహహింస నిరోధక చట్టం 2005 మహిళాసంఘాలు పోరాడి సాధించి తెచ్చుకున్న చట్టమన్నారు.

వరకట్న వేధింపులకు గురైన స్త్రీ కేసు పెడితే 498 -ఎ సెక్షన్ కింద నిందితుడిని అరెస్టు చేసినా స్టేషన్ బెయిల్ తో బయటపడి మరలా వేధించే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సాయిరామ్ సింగ్, ట్రెజరర్ వెంకటేశ్వర్లు, కార్యవర్గసభ్యులు రఘురామ్, కృష్ణారావు, సుకన్య, కావలి ఉమెన్ ఫోర్స్ సభ్యులు సుజాత, జమున, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

2లో

రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి ఒకే ఒక్కడు

హంగు ఆర్భాటాలకు దూరంగా.. సాదాసీదాగా ప్రజలతో మమేకం

రాజకీయాల్లో అరుదుగా కొందరు నాయకులుంటారు. కొందరైతే మందిమార్భలం, వందిమాగతులు, డప్పులు, బాణా సంచా పేలుళ్లు. కార్లతో కాన్వాయ్. పదిమంది గన్‌మెన్‌లు, ఇక చెప్పాల్సిన పనిలేదు. అయితే కొందరు నాయకులు మాత్రమే ఆవేమీ అవసరం లేదు. కేవలం ప్రజల మనిషిగా ఉండిపోవాలనే తపన. ప్రజా సమస్యల పరిష్కారం, ప్రజలతో మమేకం కావడం. వారికి అందుబాటులో వుండటం ధ్యేయంగా పనిచేస్తారు. అలాంటి కోవకు చెందిన మచ్చలేని నేత కోటం రెడ్డి.

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : హంగు, ఆర్భాటాలు.పూలమాలలు, భారీ శబ్దాల డప్పులు, బాణ సంచా మోతలు అసలే లేవు, సాదాసీదాగా జనంలో ఒక్కడిగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి “ఒక్కడే ఒంటరిగా” కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. నెల్లూరు రూరల్ పరిధిలోని 36వ డివిజన్ పత్తేఖాన్ పేట రావి చెట్టు సెంటర్ నుంచి శనివారం ప్రారంభించారు. ప్రతి ఒక్కరి వద్దకు వెళ్లి వారిని ఆత్మీయంగా పలకరించి వారి స్థానికంగా ఎదుర్కొంటున్నసమస్యలను అక్కడ పరిస్థితులను ఆయన ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. రావిచెట్టు సెంటర్ నుంచి రైతు బజార్ వరకు అనంతరం రమేష్‌రెడ్డి నగర్‌లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఒంటరిగా ఎటువంటి మంది మార్భలం లేకుండా తమవద్దకు వచ్చి క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకోవడంతో అక్కడ స్థానికులు ఆనందోత్సవాలు వ్యక్తంచేశారు. ఆత్మీయక్షేమ సమాచారాలనుఅడిగితెలుసుకున్నారు.ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి మాట్లాడుతూ 2014, 2019 ఎన్నికల్లో తనను ఆశీర్వదించి ఘనవిజయం సాధించేలా సహాయ సహకారాలు అందించారన్నారు. 2024 ఎన్నికల్లో కూడా అదే సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక ప్రజలు మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉండి ఎప్పుడూ అందుబాటులో ఉన్న కోటంరెడ్డికి అండగా నిలబడతామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఒక్కడే ఒంటరిగా కార్యక్రమంలో భాగంగా అక్కడ స్థానిక సమస్యలను నమోదు చేసుకున్నారు. రోజు వారి కార్యక్రమాలతో పోలిస్తే ఒక్కడే ఒంటరిగా కార్యక్రమం విభిన్నంగా సాగుతోంది. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో లక్ష మందిని కలుసుకోవాలంటే ఆషామాషీ కాదు. అందుకే రూరల్ కోటంరెడ్డి సతీమణితో పాటు ఇద్దరు కుమార్తెలు కూడా నాలుగు వైపుల నుంచి ఒక్కడే ఒంటరిగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజలతో మమేకమవుతున్నారు. ప్రజాభిమానం పొందుతున్నారు.

జనంలోకి వెళ్తే నిలదీస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)



వెళ్ళగక్కారు. మరి కొంతమంది కార్పొరేటర్లు ప్రజా సమస్యలపైనే గళం విప్పారు. ఇలా ఉండగా వెంకటేశ్వరపురం టిడ్కో గృహ సముదాయం వద్ద కనీసం రోడ్లను కూడా ఊడ్చడం లేదని, అపరిశుభ్ర వాతావరణ నెలకొని ఉందని ఆ ప్రాంత కార్పొరేటర్ సభ దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు కమిషనర్ వికాస్ మర్మత్ సమాధానం ఇస్తూ ఆ ప్రాంత ప్రజలు యూజర్ చార్జీలు చెల్లించడం లేదని, యూజర్ చార్జీలు చెల్లిస్తేనే చెత్త తరలింపు వాహనాలు పంపుతామన్నారు. కమిషనర్ సమాధానం విని ప్రజాప్రతినిధులకు ఆగ్రహం కలిగింది. చెత్త పన్ను కడితేనే మీరు పనిచేయిస్తారా.. లేకుంటే అలాగే వదిలేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషనర్ స్పందిస్తూ నగరంలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇవ్వడంతో ప్రజాప్రతినిధులు శాంతించారు. మొత్తం మీద నెల్లూరు నగరపాలక సంస్థ పాలకమండలి సమావేశం అధికార పార్టీ కార్పొరేటర్ల సన్నాయి నొక్కుల మధ్య ముగిసింది. అధికారపక్ష కార్పొరేటర్లే తమకు విలువ లేదని బహిరంగంగా చెప్పడం విశేషం. డివిజన్లోకి వెళితే ప్రజలు నిలదీస్తున్నారని వాళ్లే చెప్పుకోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

పారిశుద్ధ్య సిబ్బంది నియామకానికి తీర్మానం :నగరంలో పారిశుద్ధ్య సిబ్బంది అవసరం దృష్ట్యా మరి కొంతమంది నియమించాలని సమావేశం తీర్మానించింది. ఈ మేరకు సమావేశంలో తీర్మానించి ప్రభుత్వానికి పంపుతున్నట్లు మేయర్ స్రవంతి తెలిపారు.

కార్పొరేషన్ లో ఏమి జరుగుతోంది : డిప్యూటీ మేయర్ రూప్ కుమార్

నెల్లూరు కార్పొరేషన్ లో ఏమి జరుగుతోంది.. ఎవరు ఏమి పని చేస్తున్నారు.. పట్టించుకునే అధికారులు లేరు.. అంటూ డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం టౌన్ ప్లానింగ్ విభాగంలో జరుగుతున్న తంతు గురించి ఆయన వివరించారు. తాను స్వయంగా టౌన్ ప్లానింగ్ విభాగంలో ఒక అధికారికి ఫోన్ చేశానని, దానికి సమాధానం లేదని అంటే కనీసం ఫోన్ కూడా లిఫ్ట్ చేయలేదని తెలిపారు. తన పక్కనే ఉన్న ఒక బిల్డర్ అదే అధికారికి వెంటనే ఫోన్ చేశాడని, ఆ ఫోన్ కు మాత్రం సమాధానం ఇచ్చారని తెలిపారు. అంటే టౌన్ ప్లానింగ్ విభాగంలో అధికారులకు ప్రజాప్రతినిధులు అంటే లెక్క లేదని, బిల్డర్ల ఫోన్లకు మాత్రమే సమాధానాలు ఇస్తారని ఆరోపించారు. అసలు ఇది ఎక్కడి సంస్కృతి అంటూ ఆయన నిలదీశారు. టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుపై తాను చాలా దూరం వెళ్తానని డిప్యూటీ మేయర్ హెచ్చరించారు.

జగనన్న మానస పుత్రిక వాలంటరీ వ్యవస్థ

విశాలాంధ్ర-ముత్తుకూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మానస పుత్రిక వాలంటరీ వ్యవస్థ అని మండల సచివాలయాల కన్వీనర్ నెల్లూరు శివప్రసాద్ తెలిపారు. శుక్రవారం మండలంలోని దొరువుల పాలెం సచివాలయం వద్ద అభివృద్ధి సంక్షేమ పట్టికను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు బందుల వెంకటసుబ్బయ్య, ఎంపీటీసీ శోభ, సచివాలయ గృహసారథులు నెట్రంబాక నాగేశ్వరరావు, దేవసేన, సర్పంచ్ సునందమ్మ, స్థానిక వైసీపీ నాయకులు దువ్వూరు గోపాల్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, సుబ్రహ్మణ్యం, పఠ్రిసుబ్రమణ్యం, ఎంపీడీవో లక్ష్మణ కుమార్, డి డి ఓ ప్రసాద్, నాయకులు కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఇచ్చిన షోకాజు నోటీసులు వెంటనే ఉపసంహరించుకోవాలి- ఫ్యాప్టో

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : 54ఉపాధ్యాయులకు షోకాజు నోటీసులు వెంటనే ఉపసంహరించుకోవాలి అని ఫ్యాప్టో శని వారం మధ్యాహ్నం లంచ్ అవర్ లో నెల్లూరు జిల్లా శాఖ చైర్మన్ సురేంద్ర రెడ్డి అధ్యక్షతన ఫ్యాప్టో నెల్లూరు జిల్లా శాఖ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం నిరసన కార్యక్రమం చేపట్టారు అయితే ఉపాధ్యాయులు తమ నిరసన కార్యాలయానికి ఉపాధ్యాయులు విచ్చేయడం జరిగింది అయితే రాత్రి 7 గంటల వరకు కూడా జిల్లా విద్యాశాఖ అధికారి వీరి వద్ద కనీసం వినతి పత్రం తీసుకునేందుకుకూడాకార్యాలయానికిరాకపోవడం ఫోన్ద్వారాతెలియజేసిన కనీసం స్పందించక పోవడం చాలా దారుణమని తెలిపారు. దీనితో పాటు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం నుండి జూమ్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సెక్రటరీ జనరల్ రమేష్, ఫ్యాప్టో రాష్ట్ర పరిశీలకులు చిరంజీవి , ఫ్యాప్టోసభ్య సంఘాల బాధ్యులు శేషులు, ఏడు కొం డలు, హజరత్, పిచ్చిబాబు, చలపతి, మణి. సుబ్బు, మధుసూదన్ రావు, చలపతి శర్మ, దశరథ రాములు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులపై కక్ష సాధింపు చర్యల్లో భాగంగా, చిన్న చిన్న కారణాలతో 54 మంది ఉపాధ్యాయులకు షోకాజు నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారు.54 మంది ఉపాధ్యాయులకు నోటీసులు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ నోటీ సులు ఉపసంహరించుకోవాలని ప్రతినిధులు డీఈఓని కలిశారు. తదుపరి ఫ్యాప్టో కార్యాచరణ ప్రకటించబడుతుంది. ఫ్యాప్టో తీసుకునే కార్యాచరణలో ఉపాధ్యాయు లందరూ పాల్గొని ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేయాలని వారు పిలుపు నిచ్చారు.

పెంచలకోన క్షేత్రంలో పెనుశిల లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలంలోని పెంచలకోన క్షేత్రం నందు శనివారం సందర్భంగా ఉదయం గం.4 అభిషే కం,గం.10.30. కి కళ్యాణోత్స వం,మరియు సాయంత్రం గం.5.30 లకు చెంచులక్ష్మీ, ఆదిల క్ష్మి సమేత నరసింహ స్వామి వారి కి తిరుచ్చి పల్లకి సేవ ప్రధానార్చకులు,వేదపండితుల మంత్రోచ్చరణలతో మంగళ వాయిద్య, గిరిజనుల వాయిద్య నడుమ సహస్రదీపాలంకరణ సేవ(ఊంజల్ సేవ) వైభవంగా నిర్వహించడమైనది భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుం డా క్యూలైన్ల ఏర్పాట్లు, మంచి నీరు సరఫరా,అన్నదానం మొ దలగు కార్యక్రమాలు సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వా హణాధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వ హించడం జరిగినది మరియు అదేవిధంగా తేదీ 26.11.2023 ఆదివారం కార్తీక శుద్ధ చతుర్దశి సాయంత్రం విశ్వక్సేన పూజ పు ణ్యాహవాచనం అంకురార్పణ మరియు తేదీ 27.11.2023 సోమవారం కార్తీక శుద్ధ పౌర్ణమి ఉదయం ఏకోత్తర సహస్ర (1001) కలశాభిషేకము, సాయం త్రం శ్రీవారి ఆలయమునందు కృతిక దీపోత్సవము కార్యక్రమములో అత్యంత వైభవముగా జరుగును కావున యావన్మంది భక్తాగ్రేసలేల్లరు విచ్చేసి శ్రీవార్ల ను దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించవలసినదిగా కోరడ మైనదని ఆలయ అసిస్టేంట్ కమీషనర్ మరియు కార్యనిర్వ హణ అధికారి కోవూరు జనార్ద న్ రెడ్డి తెలియజేసారు.

విజయవాడలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయండి

ఏఐటియుసి, రైతు సంఘం నేతల పిలుపు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 27, 28 తేదీలలో విజయవాడలో జరుగనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని జిల్లా నుంచి అత్యధిక సంఖ్యలో కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు పాల్గొని ఈ ధర్నాను జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జిలాని ఖాన్ శంకర్ కిషోర్ రైతు సంఘం జిల్లా కన్వీనర్ షాన్ వాజ్ లు పిలుపు నిచ్చారు. శనివారం నెల్లూరులోని రామకుంటయ్య భవన్ జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గడచిన తొమ్మిది సంవత్సరాలుగా రైతు కార్మిక వ్యతిరేక విధానాలలో అవలంబిస్తూ భారత జాతి సంపదలు అయినటువంటి రైల్వే లతో సహా అన్ని ప్రభుత్వంగా పరిశ్రమలను కూడా ప్రైవేట్ పరం చేస్తూ దేశాన్ని సర్వనాశనం చేస్తుందని దీనిని వ్యతిరేకిస్తూ ముక్తకంఠంతో నినదించాల్సిన సమయం ఆసన్నమైనదని ఈ సందర్భంగా వారు అన్నారు. 27 28వ తేదీలలో విజయవాడలోని జింఖానా మైదానంలో జరిగే ఈ మహా ధర్నాను కేంద్రంలోని నరేంద్ర

మోడీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసిస్తున్నదని, అలాగే కేంద్ర ప్రభుత్వం 44 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ పెట్టి కార్మికుల హక్కులను నిర్వీర్యం చేస్తుందని, అదేవిధంగా రైతాంగానికి పూర్తిగా కార్పొరేట్ శక్తులకు కీలుబొమ్మలుగా మారే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని వీటన్నిటిని తిప్పికొట్టేందుకు పోరాట వలసిన సమయం ఆసన్నమైనదని అదే విధంగా భవిష్యత్తులో తిరిగి బిజెపి నీ అధికారం రానీయకుండా ముక్తకంఠంతో ఎదుర్కోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని వాడు అన్నారు ఈ సమావేశంలో జి రామకృష్ణ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

జలదంకి మండలానికి ఆరుతడి పంటలకు సాగునీరు ఇవ్వాలి

విశాలాంధ్ర-జలదంకి: జలదంకి మండలం రైతాంగానికి ఆరు తడి పంటల సాగు కోసం సోమశిల జలాలు కావాలి కాలువ ద్వారా ఇవ్వాలని నెల్లూరు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు తాళ్లూరి మాల్యాద్రి డిమాండ్ చేశారు. శనివారం జలదంకి తాసిల్దార్ రమణా రావుకు మెమోరాండం అందజేశారు. మండలంలోని చెరువులన్నింటిలో ఉన్న నీటిని చేపల పెంపకం గురించి వేసవికాలంలో ఎత్తి వేసారన్నారు. ఆ నీళ్లు ఉన్నా కూడా ప్రస్తుతం ఆరుతడి పంటలు రైతన్నలు సాగు చేసుకునేందుకు ఉపయోగపడేవారు. పంటలు లేకపోతే రైతన్నలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఆరుతడి పంటలకు సాగునీరు ఇవ్వాలంటూ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రావి మాల్యాద్రి, గోసు ప్రసాద్ పాల్గొన్నారు.

మధుతో జనసేన నాయకులు ఆత్మీయ పలకరింపు

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ : టిడిపి నగర అధ్యక్షులు మామిడాల మధుతో జనసేన జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి, నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్ బాబులు ఆత్మీయంగా పలకరించారు. మధు నివాసంలో సోమవారం మనుక్రాంత్‌రెడ్డి , నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందర్రామిరెడ్డి, 3వ డివిజన్ ఇంచార్జ్ శ్రీకాంత్ తదితరులు వెళ్లి పలకరించారు. తొలుత మనుక్రాంత్ రెడ్డి, సుజయ్ బాబులను, మధు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మనుక్రాంత్ రెడ్డి, సుజయ్ బాబులు మాట్లాడుతూ జనసేన, టీడీపీ కలయికలో భాగంగా ప్రతిరోజూ టీడీపీ నేతల ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలవడం జరుగుతుందని తెలిపారు. పలు రాజకీయ అంశాలపై వారు సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో జనసేన, టీడీపీ ఉమ్మడి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించే దిశగా అడుగులు వేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ 3,4 వ డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బోగోలులోమొదలైనఉపాధిహామీసామాజికతనిఖీలు

విశాలాంధ్ర-బిట్రగుంట:బోగోలుమండలంలోజాతీయగ్రామీణఉపాధి హామీపథకం 15వవిడతసామాజికతనిఖీలుఈనెల 20వ తేదీనుండి డిసెంబర్ 4వ తేదీవరకుజరుగుతాయని, ఐదవతేదీనమండల పరిషత్ కార్యాలయంఆవరణలోప్రజావేదికనిర్వహిస్తామనిమండల పరిషత్ అభివృద్ధి అధికారి అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు తెలిపాడు. తనిఖీలలో భాగంగాశనివారంబోగోలుమండలకేంద్రంలోని జగనన్నలే

అవుట్లను గృహనిర్మాణశాఖఇన్చార్జి ఎఇ శ్వేతతో కలిసిఆడిట్ బృందం తనిఖీలు నిర్వహించారు. అనంతరం ప్రజావేదికనిర్వహిస్తామని ఆడిట్ బృందం అధికారులుతెలిపారు.

దాతృత్వం చాటుకున్న సాంబశివ చారిటబుల్ ట్రస్టు

విశాలాంధ్ర- ఆత్మకూరు : పట్టణంలో శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు కంచి పరమేశ్వరరెడ్డి ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని రెండు రోజుల వ్యవధిలో మృతి చెందిన నాలుగు కుటుంబాల వారికి అంత్యక్రియల కోసం ఒక్కోకుటుంబానికి పది వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందచేసి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. 14వ వార్డు నారాయణరావు పేటలో మృతి చెందిన షేక్ ఖాజావల్లి, 6వ వార్డు ఆచారి వీధిలో మృతి చెందిన ఎన్ వెంకటేశ్వర్లు, 12వ వార్డు అరుంధతీయపాళెంలో మృతి చెందిన ఉసురుపాటి రామ్మూర్తి, 19వ వార్డు ఎసిఎస్ఆర్ కాలనీలో మృతి చెందిన ఎన్ పెంచలయ్య కుటుంబాలను స్వయంగా పరమేశ్వరరెడ్డి వెళ్ళి పరామర్శించి 10వేల రూపాయల చెక్కును వారి వారి కుటుంబాల అందజేశారు. ఆయన వెంట వైఎస్ఆర్ సిపి ఇన్‌ఛార్జి కొండా వెంకటేశ్వర్లు ఎన్‌జిఓ వాగాల శ్రీహరి, మెప్మా ఆర్‌పి సమీనా నాగరాణి, శాంతి చారిటబుల్ ట్రస్టు సభ్యులు యానాది రెడ్డి, రాంపల్లి ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి చొరవతో బాధితునికి బీమా అందజేత

విశాలాంధ్ర -మనుబోలు : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివ కాకాణి గోవర్ధన్ రెడ్డి సహకారంతో బిరదవోలు పోలమ్మకు భీమా అమౌంట్ అందజేశారు. బిరదవోలు పోలమ్మ కొడుకు బిరదవోలు మస్తానయ్య చనిపోతే, బీమా పెండింగ్ లోపడటం వళ్ళ పై సమస్యను గట్ల కొండూరు ఉప సర్పంచ్ ఆవుల తులసి రామ్ యాదవ్ కాకాణి గోవర్ధన్ రెడ్డికి తెలియపరిచారు. వెంటనే పై సమస్యను మాట్లాడి బీమా వాళ్ళ అమ్మ బిరదవోలు పోలమ్మ మీద 10000 అమౌంట్ పడేటట్టు చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ గుంజి రమేష్,వార్డ్ మెంబర్ బధిపూడి సురేష్, వెల్ఫేర్ శశి మేడం పాల్గొన్నారు.

మండల పరిషత్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన డిఎల్డిఓ

విశాలాంధ్ర -బిట్రగుంట: బోగోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని కావలి డిఎల్‌డిఓ విజయ్ కుమార్ శనివారంతనిఖీచేశాడు. సాధారణ తనిఖీలలో భాగంగా ఆయన బోగోలుకురావడంజరిగిందని మండలంలో జరుగుతున్న కులగణన వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల పరిషత్ అభివృద్ధిఅధికారివెంకట సుబ్బారావు పరిపాలనఅధికారి ఆర్ గోవిందరావు దగదర్తిసీనియర్ సహాయకుడువీరకుమార్ తదితరులుఉన్నారు .

అంతర్జాతీయ మల్టీ నేషనల్ కంపెనీలకు ఎంపికైన ప్రకాశం విద్యార్థులు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల ఫైనల్ ఇయర్ కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు సైబర్ సెక్యూరిటీ ఇంజనీరింగ్ విద్యార్థులకు శనివారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించింది. ఇంపార్ సంస్థ సీఈఓ సర్థాక్ సెటినర్, హెడ్ ఆఫ్ ఇండియా ఆపరేషన్ అధినేత మోహన్ కృష్ణ మరియు సీనియర్ కన్సల్టెంట్ అండ్ మేనేజర్ కళ్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపిక ప్రక్రియ జరిగింది. ఎంపికైన విద్యార్థులకు తమ హైదరాబాద్ బ్రాంచ్ లో నాలుగు నెలల ట్రైనింగ్ తో పాటు స్టైఫండ్ వుంటుందన్నారు. తదనంతరం సాఫ్ట్వేర్ ఇంజనీర్లుగా, ఐదు నుంచి ఆరు లక్షల వార్షిక వేతనంతో సాఫ్ట్వేర్ ఇంజనీర్లుగా ఉద్యోగం కల్పించనున్నట్లు సర్థాక్ సెటినర్ తెలిపారు. ఈ ప్రాంగణ ఎంపికలో ఉద్యోగ ఆఫర్ లెటర్ ను సాధించిన విద్యార్థులు యస్. సింధు ప్రియా, బి. పల్లవి, జి. లక్ష్మీ శ్రావ్య, కె. టీచరణ్ కుమార్ రెడ్డిలను కళాశాల టెక్నికల్ డైరె క్టర్ కంచర్ల విజయ శ్రీనివాస్ అభినందించారు. మల్టీ నేషనల్ కంపెనీల కొలువులు ప్రాంగణ ఎంపిక జరిగేలా కృషి చేసిన విజయ శ్రీనివాస్‌ని కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ రవికుమార్, విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో టిపిఓ యస్.బాలకృష్ణ, ఏ.ఓ దాసరి కొండలరావు, ప్లేస్మెంట్ కోఆర్డినేటర్స్ పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి పొంగూరు నారాయణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరులోని బాలాజీనగర్ గౌడ హాస్టల్ సెంటర్ వద్ద జరిగిన టీడీపీ యువనేత ప్రవీణ్ పుట్టినరోజు వేడుకల్లో మాజీ మంత్రి పొంగూరు నారాయణ,రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నారాయణ,ప్రవీణ్ కేక్ కట్ చేశారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రక్తదానం ప్రాణదానంతో సమానం అన్నట్లు ప్రవీణ్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని మాజీ మంత్రి నారాయణ ప్రారంభించారు. పలువురు యువత పాల్గొని రక్తదానం చేశారు. . ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మామిడాల మధు, మాజీ కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

టిబి వ్యాధిగ్రస్తులకు పౌష్టిక ఆహారం పంపిణీ

విశాలాంధ్ర-ఉదయగిరి: స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో క్షయ వ్యాధిగ్రస్తులకు అదనపు పౌష్టికాహారాన్ని శనివారం వైద్యాధికారులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా క్షయ లెప్రసి ఎయిడ్స్ కంట్రోల్ జిల్లా అధికారి ఖాదర్ వలీ మాట్లాడుతూ క్షయ లెప్రసీ ఎయిడ్స్ వ్యాధితో బాధపడే వారికి ప్రభుత్వ ఆసుపత్రిలో ల్యాబ్ ద్వారా ఉచితంగా పరీక్షలు నిర్వహి స్తున్నట్లు అనేక నూతన సాంకేతిక పద్ధతిలో ల్యాబ్ ను అభివృద్ధి చేస్తామని అన్నారు ప్రతిరోజు సుమారు పదిమంది వ్యాధిగ్రస్తులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఉదయగిరి పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని సురక్షితంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరసింహులు డాక్టర్ శివ కల్పనా రెడ్డి నాగరాజు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

మా కులాన్ని గుర్తించండి మోచి కులస్తుల ఆవేదన

విశాలాంధ్ర- ఉదయగిరి: వందల సంవత్సరాల క్రితం నవాబులు పరిపాలనలో వారికి విలువైన పాదరక్షలు కుట్టేందుకు మోచి కులానికి చెందిన తెగవారు కర్ణాటక రాష్ట్రం నుంచి ఉదయగిరికి వలస వచ్చారు. బ్రిటిష్ పాలనలో కూడా వారికి పాదరక్షలు కుట్టి బ్రిటిష్ వారికి సేవలు అందించారు పట్టణంలో కులం పేరు మీద వీధి ఉన్న ప్రభుత్వం వీరికి మోచి కులం కు చెందిన వారిని ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం లేదు అని కుల సంఘ నాయకులు వాపోతున్నారు. తమ కులం వారు జీవనోపాధి కోసం ఇక్కడి నుంచి అనేక రాష్ట్రాలకు వలస వెళ్లాడు సుమారు ఈ వీధిలో 10 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని తెలిపారు. రోజు కూలీలుగా జీవనోపాధి సాగిస్తున్నామని కొన్ని కుటుంబాలు టిఫిన్ సెంటర్లు ఏర్పాటు చేసుకొని బతుకు తున్నారని తెలిపారు. తమ పిల్లలకు పై చదువులు చదివించాలంటే స్పష్టమైన కుల ధ్రువీకరణ పత్రాలు లేక చాలామంది తమ కులానికి చెందిన విద్యార్థులు విద్యకు దూరమవు తున్నారని వాపోయారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులు తమను ఎస్సీ (మాదిగ) లుగా గుర్తించాలని కోరుతున్నారు.

మహిళల విద్యావంతులైతే అన్ని రంగాల్లో రాణిస్తారు: ఎంపీడీవో శేషుబాబు

విశాలాంధ్ర -లింగసముద్రం: లింగసముద్రం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో మండల సమాఖ్య అధ్యక్షరాలు రమణమ్మ అధ్యక్ష తన జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా కార్యక్రమాన్ని చేపట్టారు. మండల అభివృద్ధి అధికారి శేషు బాబు మాట్లాడుతూ మహిళలు విద్యావంతులు అయినప్పుడే మహిళలు అన్నిరంగాలల్లో ముందు ఉంటారన్నారు. డిఆర్‌డిఎ అసిస్టెంట్ మేనేజర్ కె సింహాద్రి రావు మాట్లాడుతూ జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా మండలంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 25 నుండి డిసెంబరు 23వరకు ప్రతి గ్రామంలో గ్రామ సంఘం మహిళల ఆధ్వర్యంలో కమిటీలు వేయటం జెండర్ సమస్యలను గుర్తించడం రంగవల్లి లాంటి పోటీలను నిర్వహించి బహుమతులు ఇవ్వడంలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసిలు నారాయణమ్మ, మాధవ్, పలనాటిశ్రీ మాధవరావు పోలీసు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

"జెండర్ ఆధారిత హింసను" వ్యతిరేకిద్దాం

విశాలాంధ్ర- మర్రిపాడు : మండల కేంద్రంలోని స్త్రీ శక్తి ఉపాధి హామీ భవనంలో ఏపిఎం బుజ్జమ్మ ఆధ్వర్యంలో జెండర్ ఆధారిత హింసను విడనాడాలనే కార్యక్రమం శనివారం నిర్వహించారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్త్రీశక్తి ఉపాధి హామీ భవనంలో పొదుపు మహిళలతో కలిసి జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా అవగాహన కల్పించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో గ్రామీణ పేదరిక నిర్మూలన, బాల్యవివాహాలు అరికట్టేందుకు ప్రతి ఒక్కరు ముందుకు సాగలంటు స్థానిక స్త్రీ శక్తి భవనం నుంచి ర్యాలీ ప్రారంభించారు.మండలలోని వివిధ గ్రామాల్లో పొదుపు మహిళల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించామని తెలిపారు.

వర్షం పడకుండా పూరి గుడిసెలపై ప్లాస్టిక్ పట్టలు ఏర్పాటు

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ : వర్షపు నీరు ఉరవకుండా పూరి గుడిసెల పై ప్లాస్టిక్ పట్టలను ఏర్పాటు చేసుకోవాలని, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ అన్నారు. స్థానిక 10వ డివిజన్ పత్తి వారి స్కూలు సమీపంలోని సుమారు 15 పూరి గుడిసెల్లో కాపురం ఉంటున్న వారికి ప్లాస్టిక్ పట్టలను వితరణ చేశారు. అప్పల సుశీలమ్మ ఫౌండేషన్ సౌజన్యంతో పట్టల వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ ఇక్కడ నివాసం ఉంటున్న పూరి గుడిసెలలో నిరుపేదలు వానకు తడుస్తూ జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పార్టీ నగర నిర్దేశకులు వేములపాటి అజయ్ సూచనలతో తాము ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. నెల్లూరు నగరం పేరుకే గాని దశాబ్దాల కాలం నుంచి అనేకమంది పూరిగుడిసెల్లోనే జీవిస్తున్నారు. ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ వాళ్లు జీవిస్తున్నారని అన్నారు. హౌస్ ఫర్ ఆల్ అంటూ ప్రభుత్వం అమలు చేయాల్సిన పథకాలు ఇటు వంటి వారికి వర్తించవా ప్రశ్నించారు. వీరం దరికీ ప్రభుత్వం గట్టి ఇళ్లను నిర్మించి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కృష్ణారెడ్డి, జనసేన సీనియర్ నాయకులు చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏటూరి రవికుమార్, సీనియర్ నాయకులు శేఖర్ రెడ్డి,11వ డివిజన్ ఇంచార్జ్ రమణ, ఐదో డివిజన్ జనసేన నాయకులు మోష, కోవూరు జనసేన కేర్ టేకర్ గుడిహరి రెడ్డి, పదో డివిజన్ జనసేన నాయకులు పత్తి రాము, వీర మహిళలు నాగ రత్నం, రేణుక హేమచంద్ర యాదవ్, మౌనిష్ ఇశాఖ్, కేశవ,ప్రశాంత్ గౌడ్, ప్రభాకర్, విష్ణు, శర్మ తదితరులు పాల్గొన్నారు.

రైతుల కళ్ళల్లో ఆనందాన్ని నింపిన ఘనత వైసిపిదే

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: రాష్ట్రంలో భూములు కలిగి ఉండి వాటిపై పూర్తి హక్కు కోసం ఎదురుచూస్తున్న రైతులకు వైయస్ జగన్మోహన్ రెడ్డి వారికి పూర్తి హక్కు కలిగిస్తూ వారి కళ్ళల్లో ఆనందాన్ని చూసిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన అన్నారు. కందుకూరు నియోజకవర్గ స్థాయిలో అసైన్ మెంట్ పట్టాలు, చుక్కల భూముల పత్రాలు, అసైన్ మెంట్ భూముల యాజమాన్య హక్కుల పత్రాలను ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి, సబ్ కలెక్టర్ శోభిక శనివారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ జిల్లా అధ్యక్షుడితో ఎస్సీ సెల్ నేతల భేటీ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :నెల్లూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్‌తో టీడీపీ ఎస్సీ సెల్ నేతలు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు డిసెంబర్ 1 న దళితుల పై దమనకాండకు నిరసనగా దళిత శంఖారావం (దళితుల పంతం - వైసీపీ అంతం) కార్యక్రమం ఏర్పాట్ల గురించి చర్చించారు. భేటీలో టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కాకి ప్రసాద్, రాష్ట్ర టీడీపీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ, రూరల్ నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షుడు ఉయ్యాల జగన్, కువ్వారపు నాగేశ్వరరావు, బత్తల రాము పాల్గొన్నారు.

పేదలకు భోజనం ప్యాకెట్లు వితరణ

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని జనతాపేటకు చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు యల్ ఇ.ఆర్. లీలావతి పుట్టిన రోజు సందర్భంగా సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ద్వారా కావలి పట్టణం శివరామ సుబ్బయ్య కాలనీలో ఉన్న నిరుపేదలకు శనివారం భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ సంయుక్త సేవాసంస్థ స్థాపించినప్పటి నుంచి లీలావతి ప్రతీ సంవత్సరం వారి ఇంట్లో జరిగే శుభకార్యాలు, పుట్టిన రోజుల నాడు పేదలకు ఏదో ఒక రూపంలో సేవలందించడం గొప్ప విషయం అని తెలిపారు.

కేరళ సాంప్రదాయంగా మండల పూజ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు నగరంలోని వేదయపాలెం నందుగల స్వామి అయ్యప్ప దేవస్థానంలో అయ్యప్ప స్వామి వారికి కేరళ సాంప్రదాయమండల పూజల సందర్భంగా శనివారం ఘనంగా ఉష పూజ,ఉచ్చ పూజ, అత్తాలపూజ, శ్రీవేలి ఉత్సవం నిర్వహించారు. మండల పూజ కార్యక్రమాల పావళ్ల అంకయ్య నాయుడు సరస్వమ్మ దంపతులు పావళ్ళ ప్రసాద్ మాధవి దంపతులు కడప ప్రభాకర్ పెంచలమ్మ దంపతులుఉభయకర్తలుగాను మధ్యాహ్నం అన్నదానం మురళీకృష్ణ గ్రూప్ ఆఫ్ హోటల్స్ రాత్రి బిక్షకు నల్లపరెడ్డిశ్రీలక్ష్మమ్మలుఉభయకర్తలుగావ్యవహరించారు.ఈ కార్యక్రమం అధ్యక్షులు గూడలశేషగిరిరావు ,కార్యదర్శి కత్తుల వెంకటరత్నం, కోశాధికారి గడ్డంరత్నయ్య, కేజీ శంకరన్ ,బొగ్గుల మురళీమోహన్ రెడ్డి పలువురు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకిరెడ్డి శశిధర్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండల వైఎస్ఆర్ సిపి ప్రముఖ నాయకులు శ్రీకిరెడ్డి రాఘవ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చెర్మన్, రాధా సమేత గోపాల కృష్ణ మందిర దర్మకర్తల కార్యనిర్వహకులు శ్రీకిరెడ్డి శశిధర్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాకులురు సూర్యనారయణ రెడ్డి కుటుంబం సభ్యులతో శశిరెడ్డితో కలిసి మహావిష్ణువు అయ్యప్ప దేవాలయంలో అన్నదానం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. జెసి పుట్టిన రోజు శుభాకాంక్షలు దేవుని ఆశీస్సులు తెలియజేశారు.

ట్రాఫిక్ పోలీసులకు రక్షణ పరికరాలు పంపిణీ

విశాలాంధ్ర - కావలి: ట్రాఫిక్ పోలీసులు పడుతున్న ఇబ్బందులు గమనించి వాసవి క్లబ్ అధ్యక్షులు కర్నాటి సుబ్బారావు శనివారం ట్రాఫిక్ పోలీసులకు రక్షణ పరికరాలు అందజేశారు. కావలి డిఎస్పీ వెంకట రమణ చేతుల మీదుగా వీటిని పంపిణీ చేశారు. ఎండాకాలంలో ఎండకు, వానకాలంలో వానకు ట్రాఫిక్ పోలీసులు పడుతున్న ఇబ్బందులు గమనించి ఒక మంచి ఆలోచనతో రెయిన్ కోట్, తల టోపీ, టర్కీటవల్, అందజేయడం అబినందనీయమని డిఎస్పి తెలిపారు. ట్రాఫిక్ పోలీసులకు సోదర భావంతో సహకారాలు అందించిన కర్నాటి సుబ్బారావును డిఎస్పీ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒకటవ పట్టణ సిఐ శ్రీనివాసరావు, రెండవ పట్టన సీఐ సుధాకర్, పోలీస్ సిబ్బంది, డాక్టర్ పాదర్తి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత

తమను పర్మినెంట్ చేయాలని పారిశుద్ధ్య కార్మికుల ధర్నా

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్: ఎన్నికల ముందు పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేస్తానంటూ హామీలు ఇచ్చిన ఇప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పారని సిఐటియు నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరు నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం జరుగుతుందని శనివారం కార్పొరేషన్ విధులను బహిష్కరించారు. తమను పర్మినెంట్ చేయాలనే డిమాండ్తో విధులను బహిష్కరించి ఉదయం ఎనిమిది గంటలకే సిఐటియు ఆధ్వర్యంలో అందరూ బారాషహిద్ దర్గా ప్రాంగణానికి చేరుకున్నారు. అక్కడ నుంచి ర్యాలీగా నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం వద్ద వారు ధర్నాకు దిగారు. ఈ సమావేశంలో పారిశుధ్య సిబ్బందిని పర్మినెంట్ చేస్తామంటూ తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపాలని డిమాండ్ చేశారు. ఇంతలో మేయర్ స్రవంతి జయవర్ధన్ సమావేశంలో పాల్గొనేందుకు కార్యాలయం వద్దకు చేరుకున్నారు. మున్సిపల్ కార్మికులు, సీఐటీయూ నాయకులు ఆమెను లోపలికి వెళ్ళనీయకుండా అడ్డుకున్నారు. ఈ సమావేశంలో పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేస్తామంటూ తీర్మానం చేయాలని, ఈ మేరకు తీర్మానం ప్రతిని ప్రభుత్వానికి పంపాలని వారు డిమాండ్ చేశారు. అయితే మేయర్ హామీ ఇవ్వకపోవడంతో వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె కార్మికులను సిఐటియు నాయకులకు నచ్చచెప్పి సమావేశంలో పాల్గొనేందుకు వెళ్లిపోయారు. అనంతరం సిఐటియు నాయకులు, మున్సిపల్ వర్కర్స్ అకస్మాత్తుగా కార్యాలయంలోకి చొచ్చుకొని వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు సిఐటియు నాయకులను పక్కకు లాగేసి వాహనాల్లో ఎక్కించి తరలించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య, సిఐటియు నగర కార్యదర్శి నాగేశ్వరరావు, రూరల్ కార్యదర్శి కిన్నెర కుమార్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పెంచల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్టి కుటుంబాలకు కాకర్ల 50 వేలు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ఉదయగిరి నియోజకవర్గ పరిధిలోని దుత్తలూరు మండలం నర్ర వాడ గ్రామానికి చెందిన 15 ఎస్టి కుటుంబాలకు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ శనివారం రూ.50 వేలు ఆర్థిక సాయం అందజేశారు. నరవాడ గ్రామానికి చెందిన మేకపాటి మాల్యాద్రి నాయుడు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు నియోజకవర్గ టీడీపీ నేతలు కాకర్ల సురేష్‌ను ట్రస్ట్ కార్యాలయంలో కలిశారు. 15 ఎస్టి కుటుంబాలకు జీవనోపాధి కల్పించాలని విన్నవించారు. స్పందించిన సురేష్ ఎస్టి కుటుంబాలకు చెందిన యువకులకు జీవనోపాధి కల్పించేందుకు తీన్మార్ వాయిద్యాలను కొనేందుకు రూ.50 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు కాకర్ల సురేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సీఈఓ కాకర్ల వెంకట్ మస్తాన్ మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని రైల్వే స్టేషన్, ఆర్‌టిసి, పెద్దపవని బస్టాండ్, ట్రంక్ రోడ్డు, కలుగోలమ్మ గుడి, శివాలయం, ఉదయగిరి బ్రిడ్జ్ తదితర ప్రాంతాల్లో చలికి నిద్రిస్తున్న నిరాశ్రయులకు లైఫ్ లైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా లైఫ్ లైన్ ఫౌండేషన్ అధ్యక్షుడు తాటికొండ నవీన్ మట్లాడుతూ లైఫ్ లైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 7 సంవత్సరాలుగా నిరాశ్రయులకు, పేదప్రజలకు దుప్పట్లు అందజేస్తున్నామని అన్నారు. చలికి వణుకుతూ, నిలువ నీడ లేకుండా, యాచన చేసి కావలి పట్టణంలో జీవనం సాగిస్తున్న నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేసామని అన్నారు. ఈ సేవా కార్యక్రమంలో రెడ్ ఫీల్డ్స్ పాఠశాల విద్యార్థులను భాగస్వామ్యం చేసిన పాఠశాల కరస్పాండెంట్ ప్రభావతికి కృతజ్ఞతలు తెలిపారు. లైఫ్ లైన్ ఫౌండేషన్ సభ్యురాలు తిరుమల మాట్లాడుతూ ఉండటానికి ఇల్లు, తినడానికి తిండిలేని అభాగ్యులు ఎంతో మంది ఉన్నారని, వారిని ఆదుకోవాల్సిన బాధ్యత మనందరిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో లైఫ్ లైన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తాటికొండ నవీన్, రాజేష్, రెడ్‌ఫీల్డ్స్ స్కూల్ విద్యార్థులు బూదూరు అజయ్, ఖంబంశెట్టి శుశాంత్ పాల్గొన్నారు.

న్యాయంచేయండిమహాప్రభో.. గిరిజనునిఆవేదన

విశాలాంధ్ర-బిట్రగుంట: తనకున్న 32 సెంట్లు భూమిని గ్రామంలోని భూస్వాములు అన్యాక్రాంతం చేస్తున్నారనిగత కొంతకాలంగా అధికారులకుమొరపెట్టుకున్న ప్రయోజనంలేక పోయిందని రెక్కాడితేకానీడొక్కాడనినిరుపేద గిరిజనునికిన్యాయం చేయమని శనివారం జక్కేపల్లి గూడూరుకు చెందిన తిరువీధిశేషయ్య మొర పెట్టుకున్నాడు. ఈమేరకుమండల వైకాపా కన్వీనర్ మద్దిబోయినవీర రఘుతో కలిసి తాసిల్దార్ బిట్రగుంటఎస్ ఐలను వేడుకున్నాడు. 2002వ సంవత్సరంలో తన తండ్రి తిరువీధి రమణయ్యకు సదరు భూమికి పట్టా మంజూరు చేసిందని ఆ భూమినిగ్రామంలోఅగ్రవర్ణానికి చెందిన వ్యక్తులు ఆక్రమించే దుకు సిద్ధపడ్డారన్నారు. ఇటీవలగ్రామంలో రీ సర్వేజరిగినప్పుడు సంబంధిత అధికారులకుభూమితాలూకు పట్టా చూపించి మొర పెట్టుకున్నప్పటికీప్రయోజనం లేకపోయిందని, పోలీస్ స్టేషన్ కు వెళితే ముందుగారెవిన్యూ రికార్డులలోనమోదు చేయించు కోవా లని సలహా ఇచ్చారన్నారు. దిక్కుతోచనిస్థితిలో కన్వీనర్ సుకలవగా ఆయన అధికారులతో మాట్లాడిన్యాయం చేస్తానని హామీ ఇచ్చారన్నారు.ఇప్పటికైనా అధికారులుస్పందించి నిరుపేద గిరిజనుడికి న్యాయం చేయమనివేడుకున్నాడు.

నగరపాలక సంస్థ వెటర్నరీ వైద్యుడు పై ఆగ్రహం

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: వెటర్నరీ వైద్యుడు హోదాలో మీరు ఏమేమి చేస్తున్నారు మాకు తెలియదని అనుకుంటున్నారా.. నేను గాని నోరు విప్పానంటే ప్రపంచానికి అంతా తెలిసిపోతుంది జాగ్రత్తగా ఉండండి అని నెల్లూరు నగరపాల సంస్థ డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ వెటర్నరీ వైద్యుడు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరు నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం శనివారం మేయర్ స్రవంతి అధ్యక్షతన జరిగింది.ప్రజారోగ్య విభాగం స్టోర్ ఇన్చార్జి ఎవరంటూ ప్రశ్నించారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగివుండాలి

డియంహెచ్ఓ డా. మల్లి పెంచలయ్య ఉద్ఘాటన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా నాయకులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీయంహెచ్ఓ డా.యం. పెంచలయ్య మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాల కారణంగా జిల్లాలో మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, డయేరియా తదితర వ్యాధులు ప్రబలే అవకాశంఎక్కువ ఉన్నందునగ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉండేటువంటి పీ.హెచ్.పీ సభ్యులు సీజనల్‌గా వచ్చే వ్యాధుల మీద ప్రజలకు అవగాహన కల్పించి, వ్యాధులు బారిన పడకుండా చైతన్యవంతులుగా చేయాలని, ముఖ్యంగా చిన్న పాటి జలుబు, దగ్గు, జ్వరాలకు అధిక మోతాదులో యాంటీ బయా టిక్స్ వాడకూడదని, దానివల్ల ప్రజలకు మేలు కన్నా నష్టం ఏర్పడే అవకాశం ఉన్నందున ఎవరు కూడా అధిక మోతాదులో యాంటీబయాటిక్స్ రాయవద్దని. సూచనలు,సలహాలు మాత్రమే చెప్పాలన్నారు. మలేరియా, డెంగ్యూ కేసులని అనుమా నించినప్పుడు వారిని దగ్గరలోని ప్రభుత్వ

వైద్యశాలకు పంపి, పరీక్షలు నిర్వహించు కోమని చెప్పాలని సభ్యులకు తెలియజేశారు. అనంతరం నూతనంగా ఏర్పడిన జిల్లా కమిటీ నాయకులు డి.ఎం.హెచ్.ఓను సన్మానించారు.

ఈ కార్య క్రమంలో సిపి అండ్ పి.హెచ్.పి.డబ్ల్యూ.ఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, నాయకులు పీవీ. రమణయ్య, డి. శ్రీనివాసులు, ఎన్. మాలిని, సి. వీరయ్య, యు. రాందాస్, ఎన్. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కళలను ప్రోత్సహించడమే థండర్ ఫ్లాష్ స్ప్రింగ్ ఫెస్ట్ లక్ష్యం

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ :నెల్లూరులోని అన్నమయ్య సర్కిల్ వద్ద ఉన్న ఓవెల్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో శనివారం టౌన్ హాల్లో 'థండర్ ఫ్లాష్ స్ప్రింగ్ ఫెస్ట్ ' నిర్వహించారు. కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు కళలపై ఆసక్తి పెంపొందించేందుకు ప్రయత్నించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఓవెల్ ఇనిస్టిట్యూషన్స్ చైర్మన్ , ప్రిన్సిపాల్ రంగిశెట్టి వేణు మాట్లాడుతూ విద్యార్థులు పోటీ ప్రపంచంలో పరీక్షలను ఎదుర్కోవడం ఎంత ముఖ్యమో విద్యార్థులలో సృజనాత్మకత పెంపొందించే కళలు కూడా ఉండటం కూడా అంతే అవసరం అన్నారు.విద్యార్థులలో కళలు, సృజనాత్మకత ప్రోత్సహించడమే థండర్ ఫ్లాష్ స్ప్రింగ్ ఫెస్ట్ లక్ష్యం అని పేర్కొన్నారు. ప్రముఖ సైకాలజిస్ట్, మోటివేషన్ స్పీకర్ సింగంశెట్టి అభిషేక్ మాట్లాడుతూ విద్యార్థులు మానవ సంబంధాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అదేవిధంగా వారి భవిష్యత్తుకు సంబంధించి ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఫెస్ట్ లో భాగంగా విద్యార్థులు పాటలు, నృత్యాలు, డ్రామా, స్టాండప్ కామెడీ వంటి ప్రదర్శనలు ఇచ్చి అందర్నీ అలరించారు. కార్యక్రమంలో ఓవెల్ విద్యాసంస్థల సీఈవో రంగిశెట్టి ప్రమీల, జీఎం మహదేవన్, ఈడీ బాలు, ప్రోగ్రాం కన్వీనర్ ప్రసాద్, డీజీఎం వాహబ్, ఏజీఎం గంగాధర్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కృష్ణ కుమార్, టీం లీడర్స్ సుధీర్, షైదన్య, విద్య తదితరులు పాల్గొన్నారు.

మాల్యాద్రి శ్రీ లక్ష్మి నరసింహా స్వామి ఆదాయం 8,55,858

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: మండలం లోని మాలకొండ లో వెలసియున్న మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి ఆదాయం 8,55,858 రూపాయలు వచ్చాయి అని ఆలయ సహాయకమిషన్ ఆలయ ఈఓ కె.బి.శ్రీనివాసరావు తెలిపారు అష్టోత్తరమ్ వలన రూ.9,600 , కుంకుమార్చన వలన 29,160, వివాహాలు వలన రూ.5,000, తలనీలాలు వలన రూ.27,800 , వాహన పూజలు వలన 2,800 , ప్రత్యేక దర్శనం వలన 2,30,800 రూపాయలు, స్థల పురాణం వలన 10,80 , రూమ్ అద్దెలు వలన 33,170, కవర్లు 6,300 రూపాయలు, లడ్డు ప్రసాదం వలన 2,01,560 రూపాయలు , అన్నదానం వలన 2,38,588 రూపాయలు, విరాళాలు వలన 70,000 వచ్చాయి అని తెలిపారు.

టీ.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : స్థానిక టీ.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగం మరియు ఐక్యుఏసి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. ఎం. రవి కుమార్ ప్రసంగిస్తూ రాజ్యాంగ పరిణామ క్రమాన్ని సింహావలోకనం చేసి, రాజ్యాంగ విలువలు, లక్ష్యాల గురించి విద్యార్థులకు వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలు నరేంద్ర ప్రసంగిస్తూ విద్యార్థులందరూ రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించాలని, బాధ్యతా యుతమైన పౌరులుగా మెలగాలని విజ్ఞప్తి చేశారు. ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ పి. రాజగోపాల్ బాబు మాట్లాడుతూ ప్రస్తుత రాజ్యాంగ పనితీరు, పాలకుల జవాబు దారితనం, సమాఖ్య స్ఫూర్తి, రాజ్యాంగంలో పొందు పరిచిన పౌరుల హక్కులు,విధులు అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రాజ్యాంగ ప్రవేశికను చదివి, ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులు కోటపాటి నరేష్ రాజా కళాశాలలోని అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రూ 5 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర కందుకూరు రూరల్ : అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పనలో భాగంగా మండలంలోని కోవూరు గ్రామానికి చెందిన గోళ్ల శేషయ్య కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ 5,00,000 చెక్కును కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి చేతుల మీదగా లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా కోవూరు సర్పంచ్ ఆవుల మాధవరావు మాట్లాడుతూ నిరుపేద కుటుంబం చెందిన గోళ్ల శేషయ్య అనారోగ్యం భారిన పడటంతో వైద్య ఖర్చులు నిమిత్తం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవటం జరిగిందన్నారు. ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. లబ్ధిదారులు మాట్లాడుతూ కష్టకాలంలో ముఖ్యమంత్రి ,శాసనసభ్యులు ఆర్థిక సహాయం చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

అయోమయంలో బండేపల్లి ఆయకట్టు రైతాంగం..!

భారీ వర్షాలు కురిస్తేనే రబి సేద్యం..ఇంకా 50 శాతం లోటు వర్షపాతం

విశాలాంధ్ర- మనుబోలు : మండలంలో చాలినంతగా వర్షాలు రైతుల రబి సేద్యానికి ప్రశ్నార్థకమైంది.మండలంలో రెండు ప్రధాన ఆయకట్టుల క్రింద సేద్యాలు వ్యవసాయం చేస్తున్నారు.కండలేరు బండేపల్లి ఆయకట్టుకు రబీ సేద్యమే కీలకం. కండ్లేరు ఆయకట్టుకు తెలుగు గంగ జలాశయం జల ప్రదాతగా మారింది. బండేపల్లి ఆయకట్టుకు సోమశిల జలాశయం ఉన్నప్పటికీ లోటు వర్షపాతం సమయంలోసేద్యానికి ఉపయోగపడ్డం లేదని ఈ ఏడాది రుజువుఅయింది ఉదాహరణగా ఈ ఏడాది లోటు వర్షపాతం సమయంలో సోమశిల జలాశయం నీరు రావని ఇరిగేషన్ అధికారులు తేల్చి చెప్పేశారు. ఫలితంగా బండేపల్లి ఆయకట్టు రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ఏడాది తీవ్ర వర్షాభావం లోటు వర్షపాతం అన్నదాతలకు శాపంగా మారింది. 2023 జూన్ నుండి 2024సం ఏడాదికి, 52.2. సెంటీమీటర్ల వర్షం కురియాల్సి ఉంది. అయితే ఈ ఏడాది అక్టోబర్ నాటికి24.5 సెంటీమీటర్ల వర్షపాతం మాత్రమే కురిసింది. అంటే సుమారు 50 శాతం లోటు వర్షపాతం నమోదైనట్లురైన్ పాల్ చెబుతోంది.ఈ నెలకు మరో ఐదు రోజులు గడువు ఉండడంతో వర్ష ఛాయలు వర్షపాతాన్ని పెంచుతాయని ఆశిస్తున్నారు. ఒక నవంబర్ నెలలోనే31.4 సెంటీమీటర్లు వర్షపాతం కురియాలసి ఉండగా కేవలం, 20.2.సెంటీమీటర్లు అనగా65 శాతం వర్షపాతం మాత్రమే కురిసింది. ఈ పరిస్థితుల్లో బండేపల్లి ఆయకట్టు చెరువుల్లో నీళ్లు లేక రైతులు నార్లు పోయాలా వద్దా అని మీ మాంసలో ఉన్నారు. అక్కంపేట చెరువులో నీరు ఉండడంతో ధైర్యం చేసి రైతుల కొందరు నార్లు పోస్తున్నారు. చిన్న చెరువులో నీళ్లు లేక ఇక్కడ రైతులు నార్లు పోసేందుకు ఇష్టపడడం లేదు. వడ్లపూడి వీరంపల్లి. మడమనూరు బండేపల్లి జడ్లకొండూరు నీటివసతి కరువైంది. చెరుకుమూడి కొమ్మలపూడి ముద్దుమూడి

గురువింద పూడి పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఎట్టి పరిస్థితుల్లో భారీ వర్షాలు కురిస్తేనే చెరువుల నిండితేనే రైతులు రబి సేద్యం చేసుకునే సౌలభ్యం ఉంటుంది. అదే బండేపల్లి లింకు కాలువ ఉండుంటే కండ్లేరు ఆయకట్టుకు వచ్చిన విధంగా తెలుగు గంగ జలాశయం ద్వారాబండేపల్లి ఆయకట్టుకు సాగునీరు వచ్చివుండే వని కొందరు రైతులు చర్చించుకుంటున్నారు. ఈనెల 20 నుండి ఐదు రోజులపాటు వర్షాలు కురిసినప్పటికీ ఆశించినంత విధంగా చెరువులోకి నీరు రాకపోవడం రైతులు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు.ఈనెల 27 నుండి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచనలతో వాటికోసం రైతులు ఎదురుచూస్తున్నారు. బండేపల్లి ఆయకట్టు కింద రైతుల సాగునీరు కోసం అడిగే నాదుడే కరువయ్యారు. ఈ నేపథ్యంలో అన్నదాతలు ఆకాశం వైపు చూస్తూ భారీ వర్షాలు కురుస్తాయని తుఫాన్ పైన ఆశలు పెట్టుకున్నారు.